

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం 15, ఏప్రిల్ 2026




## సామాజిక స్ఫూర్తి ప్రదాత

# అంబేద్కర్

- అంబేద్కర్ స్ఫూర్తితోనే పేదల దరికి పథకాలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మిగతా.. 2లో

# బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన మిగతా.. 2లో

- మారుమ్రోగిన నినాదాలు
- అంబేద్కర్ బాటలో పయనిద్దాం
- బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం



## నీలి విప్లవంలా

# జై భీమ్ ర్యాలీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. భారీ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించి ప్రజాప్రయోజన కార్యక్రమం నిర్వహించారు.

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. మిగతా.. 2లో





# అంబేద్కర్ మార్గం అందరికి ఆదర్శం

- టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లాలో మంగళవారం మిగతా.. 2లో

- ఊకదంపుడు ఉపన్యాసాలు వద్దు
- అంబేద్కర్ ఆశయమే ముద్దు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు
- హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ తదితర నాయకులు



## మహోదార్శనికుడు

# అంబేద్కర్

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహనీయుల జయంతులు, వర్ధంతులు పురస్కరించుకొని ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం మిగతా.. 2లో

# సామాజిక స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

**మొదటిపేజీ తరువాయి..**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను మంత్రి స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మార్గం అందరికి ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి..**

ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య



దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుని రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్మరణీయుడని అన్నారు. భారత రాజ్యాంగం గొప్పదని, యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ధైర్యం, నమ్మకం తో ముందుకు సాగితే వారి భవిష్యత్తు మాత్రమే కాక దేశ ప్రగతికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహాదార్శనికుడు అంబేద్కర్

**మొదటి పేజీ తరువాయి..**


కాదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన ఆశయాలను తూచా తప్పకుండా పాటిస్తూ ముందుకు సాగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కి షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, దళిత నేతలు బాదేపల్లి సిద్ధార్థ, జనార్ధన్, రఘునాయక్, చెంది తిరుపతి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి తదితరులు ఘనంగా నివాళులర్పించారు. షాద్ నగర్ ముఖ్య కూడాల్లో జరిగిన జయంతి సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జాతికి ఆయన చేసిన కృషితోపాటు సేవలను ఆయన స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో వివక్షారహిత సామాజిక సమానత్వం కోసం వర్ణ, కుల, మత, లింగ బేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ అని అభివర్ణించారు. భారత సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి, విశ్వనరుడుగా భారత పౌరుడు ఎదిగేందుకు దోహదం చేసేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని శంకర్ పేర్కొన్నారు. దేశ ఫెడరల్ వ్యవస్థ బలోపేతానికి అంబేద్కర్ చేసిన కృషి మహోన్నతమైనదని ప్రశంసించారు. దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మొదటి రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక కార్యాచరణను అమలు చేసిందని ఈ సందర్భంగా శంకర్ వివరించారు. రాష్ట్రంలో డా.బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో నవ సమాజ నిర్మాణానికి కాంగ్రెస్ పునాది వేస్తుందని, రాష్ట్ర పరిపాలనలో అంబేద్కర్ స్ఫూర్తిని నింపే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను నిత్యం స్మరించుకుంటూ, వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేందుకు, రేపటి తరాలలో నిత్య చైతన్యం కలిగించేందుకు అందరు సహకరించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. శతాబ్దాల కాలంగా సామాజిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల ఆత్మగౌరవం ద్విగుణీకృతం చెందాలనే లక్ష్యంతో.. వారికి టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అప్పట్లో 11 జిల్లాల్లో కుల వివక్ష నిర్మూలన కార్యక్రమంపై పర్యటించినట్లు మునుపెన్నడూ లేని విధంగా అందించిన విషయాన్ని ఈ సందర్భంగా బక్కని గుర్తు చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సహా బీసీల ప్రగతి కోసం, మహిళాభ్యున్నతికి నాటి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందని బక్కని తెలిపారు. వాటి కొనసాగింపు ద్వారా మాత్రమే రాష్ట్రంలో బహుజన అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తద్వారా మాత్రమే మనం అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన వారమౌవుతామని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. టిజేఏసీ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ ఆయన అడుగుజాడలలో నడిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి కవితను సభలో చదివారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, పట్టణ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు, పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ యువ నేత జాంగారి రవి, నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్ , ఇబ్రహీం, సొలీపుర్ శ్రీశైలం గౌడ్, బాలు నాయక్, నెహ్రూ నాయక్, మధవులు యాదవ్, సర్పంచు చందు నాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, ఎం ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోల్లా నర్సిం హ్మా, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగాపగ అనిల్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు,గణేష్ నాయక్, రాజు నాయక్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాపగా జంగయ్య,మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, మంగ అశోక్, మార్గం రాజేష్, షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్స్ పెంటయ్య, దిలీప్ కుమార్, మురళి మోహన్, రాజు నాయక్, బచ్చలి నరేష్, ముబారక్, జేఏసీ నేతలు ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణకర్, నక్క బాలరాజు యాదవ్, నర్సింహులు, గొర్ల రాము,కృష్ణయ్య, సురేష్ కుమార్, రవీంద్రనాథ్, మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భేరి లింగం, శ్రీ క్రాంతి కుమార్ , మేకల వెంకటేష్, తంగెడ్ పల్లి శంకర్, గడ్డమిధీ రమేష్, గడ్డం శ్రీనివాస్, గొర్ల రాము నర్సింహులు, బుచ్చన్న, అర్జున్ కుమార్,జంగయ్య, బిష్వ కృష్ణయ్య,అశోక్, గడ్డం జంగయ్య,యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, రాములు, శ్రీను నాయక్, కావాలి యాదయ్య, అంజయ్య, దాసరి అనంతయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీలి విప్లవంలా జై భీమ్ ర్యాలీ

**మొదటి పేజీ తరువాయి..**

అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి పున్న కైలాష్ నేత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్ నినాదాలతో సాగర్ రోడ్డు మార్మోగింది.? సభలో పాల్గొన్న ముఖ్య నేతలు – ప్రసంగాలు నివాళులర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగించారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన అందించిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు రాజకీయ అధికారం దక్కుతుందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో






అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తామని, సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతంతో పాటు, అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని డిసిసి పున్న కైలాష్ నేత వివరించారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా న్యాయభోజ్ సహ పంక్తి భోజనాలు, ఉచిత బ్లడ్ బ్యాంకు కోసం రక్తదానం నిర్వహించారు. అదేవిధంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో వేసవిలో ఉచిత పెరుగన్నం కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ జె. రాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం

**మొదటి పేజీ తరువాయి..**

కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు.ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగం వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపతామేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం పంజుగుల్ గ్రామంలోని మాధగోని ఎల్లమ్మ అనే ఒంటరి మహిళలకు ఇంటి నిర్మాణం అసంపూర్తిగా ఉందని ఉప్పల వెంకటేష్ అనుచరుడు దారమోని గణేష్ దృష్టికి తీసుకెళ్లగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో 25 సిమెంటు బస్తాలు అందజేయడం జరిగింది. గ్రామ పెద్దలు ఇప్ప



సాయిబాబు తన వంతుగా 5 బ్యాగుల సిమెంట్ ని ఎల్లమ్మ ఇంటికి మొత్తం 30 బస్తాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇప్ప సాయిబాబు,దారమోని గణేష్, మాజీ వార్డు సభ్యులు ఖాజా,పెద్దరాజు లక్ష్మమ్మ, రోడ్డ ప్రభాకర్, బాలస్వామి గౌడ్, తుమ్మిశెట్టి రాజు, రామస్వామి, దశరథం,ఆంజనేయులు,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## గౌలిదొడ్డిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:**

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి ప్రాంతంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గచ్చిబౌలి మాజీ వార్డు సభ్యుడు రాగం జంగయ్య యాదవ్, నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ల




ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, పూలతో నివాళులు అర్పించారు. ఆయన దేశంకు దేశ ప్రజలకి అందించిన శిష్ట సేవలను స్మరించుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ నినాదాలతో సభలో చైతన్యాన్ని నింపారు.ఈ సందర్భంగా మాట్లాడిన రాగం జంగయ్య యాదవ్ , రాగం హరి శంకర్ యాదవ్ డా. అంబేద్కర్ జీవితం, ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర గురించి వివరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మపల్లి పరమేష్, భీమ్‌రాజ్, గద్దర్ రాజ్, రవి కుమార్, అరుణ్, సాయిరామ్, సైనాథ్, నర్సింహా,శాంబ, పి.రమేష్, ఈ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరిపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### గ్రామ సర్పంచ్ కళ్యాణ్ నాయక్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను గౌరిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. సామాజిక సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింహ ,వార్డు సభ్యులు బండారి స్వామి, వసుపుల లవకుమార్, వసుపుల సురేష్, జాల కృష్ణమ్మ, బండారి నారమ్మ, కేతావత్ డోలి, కేతావత్ భాస్కర్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్,గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.



# అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం:కలెక్టర్ పిలుపు

### ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, అక్షిత బ్యూరో:**

మంగళవారం, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి మునిసిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాల వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఏసిపి పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరాం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు కూడా డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అంజలి ఘటించి, నివాళులు అర్పించారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేట్‌లోఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ పాల్గొని అంబేద్కర్ ఆశయాలను వారు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై,బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు.



## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

### వారిత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, అక్షితబ్యూరో:** అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కోసం వారం రోజుల పాటు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వారోత్సవాల పోస్టర్ ను మంగళవారం జగిత్యాల లోని ఎం ఎల్ ఎ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ద్వారా వాటిని నివారించుకోవచ్చున్నారు.

అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ సర్వీస్‌కు వీలైనంత త్వరగా సమాచారం అందించి ప్రమాదాన్ని నివారించుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు.


అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.



అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
బుధవారం 15, ఏప్రిల్ 2026






# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నేడు వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయం లో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని బ్లూ కోల్ట్ సిబ్బందికి

# హెల్మెట్లు పంపిణీ చేసిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్ట్ సిబ్బందికి ఈరోజు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ గారి చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు 2 హెల్మెట్ల చొప్పున మొత్తంగా 20 పోలీస్ స్టేషన్లకు 40 హెల్మెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. విధులు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తమ ప్రాణ భద్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ తో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి



షర్మిల,ఐపీఎస్,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, జిల్లా పోలీసు అధికారులు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అక్కలతో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ మాట మంతి

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు సాధించిన సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను, పోలీస్ అక్కలను అభినందించిన రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి, ఐపీఎస్






రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ ఈరోజు నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ లోని నూతన పోలీసు బ్రీఫింగ్ హాల్‌లో పోలీస్ అక్కలతో ప్రత్యేకంగా మాటామంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన"పోలీస్ అక్క" కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు లభించిన సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ని,పోలీస్ అక్కలను హృదయపూర్వకంగా అభినందించారు.

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్, పోలీస్ అక్కలతో ఆత్మీయంగా మమేకమై, వారి సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు.సమాజంలో విద్యార్థినిలు,మహిళల భద్రతలో పోలీస్ అక్కలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

విద్యార్థినిల్లో సాన్నిహిత్యం పెంచుతూ, మహిళలకు ధైర్యం కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో పోలీస్ అక్కలు మరింత సమర్థవంతంగా సేవలు అందించి జిల్లాకి రాష్ట్రానికి ముఖ్యంగా మన పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ అక్కలు తమ సేవా అనుభవాలు, ఎదు రైన సవాళ్లు, సాధించిన విజయాలను డీజీపీతో పంచుకున్నారు. జిల్లా ఎస్పీ ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వలననే ఈ రోజు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలిగామని పోలీస్ అక్కలు వివరించారు.ఈ విజయానికి కారణమైన అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ గారికి పోలీస్ అక్కలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం జాతీయ స్థాయిలో సాధించిన ఈ గుర్తింపును పురస్కరించుకుని పోలీస్ అక్కలకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ గారి చేతుల మీదుగా స్కోచ్ రెప్లికా అవార్డు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ తో పాటు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, జిల్లా పోలీసు అధికారులు, పోలీస్ అక్కలు పాల్గొన్నారు.



# 15వ బెటాలియన్‌లో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** మంగళవారం నాడు 15వ బెటాలియన్ బి. గంగారం, సత్తుపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాలపు కమాండెంట్ ఎ. అంజయ్య హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘననివాళులు



అర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపారమని, ముఖ్యంగా నిమ్న వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ ఉపాధ్యాయునిగా, న్యాయవేత్తగా, కేంద్ర మంత్రిగా, రాజకీయ నాయకుడిగా, పత్రికావ్యవస్థాపకుడిగా,ఉద్యమకారుడిగా అనేక రంగాల్లో విశిష్టసేవలు అందించి సమాజానికి ఆదర్శమూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సహాయదళాధిపతి ఎ.నర్సింహా, ఆర్.ఐలు, ఆర్.ఎస్. ఐలు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత

# బాబా సాహెబ్ అంబేద్కర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా 12 వ డివిజన్ దేశాయిపేట మండలంలో మండల అధ్యక్షులు విప్ప సుధాకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తరఫున అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు విచ్చేసి పూలమాలలు వేశారు.

సిద్ధం నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ గుప్తా,13 డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం 12వ డివిజన్ ఇంచార్జ్,బి, కే రాజు యాదవ్,వినోద్ కుమార్ బల్లకారి రాజు, మల్లికార్జున్, శ్రీశైలం, సారయ్య, బిక్షపతి, శ్రీనివాస్, స్థానికులు కంకణాల రవిరాజ్, నాతి శ్రీను,మల్లికార్జున్ కుమార్, మధు,రవి, కుమార్ స్వామి ,మూర్తి నరేష్, అశోక్,సదానందం. సునీల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధనే కాంగ్రెస్ లక్ష్యం

### డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పబ్లిక్ గార్డెన్‌కు చేరుకుని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల గొంతుక అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలో నడవడమే మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంలోనూ అంబేద్కర్ సిద్ధాం తాలను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , వివిధ కుల సంఘాల పెద్దలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు

### అంబగిరి గ్రామ సర్పంచ్ వి.శ్రీనివాసులు

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అంబగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంబగిరి గ్రామ సర్పంచ్ వి శ్రీనివాసులుకేవలం డిగ్రీలు చదవడమే చదువు కాదు! సమాజంలో మార్పు తీసుకురావడమే నిజమైన చదువు!!బాబా సాహెబ్ మనకు ఇచ్చిన అతిపెద్ద ఆయుధం "విద్య"ఆ విద్యతోనే మనం అభివృద్ధి చెందాలి. మన గ్రామాన్ని మన దేశాన్ని



మార్చాలి. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం అందరిని గౌరవించే సంస్కారం" అంబేద్కర్ మనకు నేర్పిన పాటలు. ఈజయంతి వేళ ఆయన అడుగుజాడలో నడుస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. (సమ సమాజం-ఐక్యమత్యం)

కులం పేరుతో విడిపోవడం కాదు. "మనుషులందరూ ఒక్కటే"అని చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్! మన ఊరి బాగు కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం, మనమంతా ఐక్యమత్యంగా ఉండాలి. ఊరిలో ప్రతి ఒక్కరికి సమాన గౌరవం, సమాన అవకాశాలు, దక్కినప్పుడే బాబా సాహెబ్ కలలుగన్న, "సమ సమాజం"సాధ్యమవుతుంది. అణగారిన వర్గాల "ఆశాజ్యోతికి" మన ఘన నివాళులు,అందరికీ డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు.







## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

### -సమానత్వానికి ప్రతీక... రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలో ఘనంగా నివాళులర్పించారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అక్బర్‌పేట్ భూంపల్లి మండలంలోని పోతారెడ్డి పేట, నగరం ఎక్స్ రోడ్, అక్బర్‌పేట్, రామేశ్వరం పల్లి, చిట్టాపూర్ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. సమానత్వం, న్యాయం, స్వాభిమానం కోసం ఆయన చూపిన మార్గంలోనే మనం ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈరోజు మనం సమాజంలో గౌరవంగా బతుకుతున్నాం అంటే అది అంబేద్కర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ద్వారా వచ్చిందన్నారు. అంబేద్కర్ చిన్నతనంలో ఎన్నో అవమానాలు పడి ఎంతో కష్టపడి ప్రపంచంలోనే మేధావిగా నిలిచారన్నారు. మన భారత రాజ్యాంగం ప్రపంచంలో అన్నిటికల్లా పెద్ద రాజ్యాంగమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## నందికొండలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి:**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిల్ కాలనీ బస్ స్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని హిల్ కాలనీ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,

బ్రెడ్ పంపిణీ చేశారు. మాల మహానాడు టౌన్ సెక్రెటరీ యాళ్ల విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ, మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్(5 వ వార్డ్ కౌన్సిలర్) సాగర్ బాబు, మైనారిటీ అసోసియేషన్ సభ్యులు మహమ్మద్ గని, మహారాజుల సేవా సంఘం సభ్యులు జి బద్రి లు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపారమని ముఖ్యంగా నిమ్న వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో సమ సమాజ స్థాపన లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ఆస్పత్రిలోని వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి





తెలుసుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా పేద రోగులకు స్వల్ప సహాయంగా ఇట్టి కార్యక్రమాన్ని చేసిన యాళ్ల విజయ్‌ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంటి సూర్య కోటేశ్వరరావు, మాల మహానాడు నాగార్జునసాగర్ టౌన్ ట్రెజరర్ భూపతి రవీంద్ర, శాంసన్, జోజి, కె శాంసన్, కోరే ప్రేమ్, మహారాజుల సంఘం సభ్యులు నకులరావు, పుల్లారావు, ముస్లిం మైనారిటీ సభ్యులు నజీర్, షరీఫ్, చంటి, సువర్ణ బాబు, జంగా శ్రీను, నవకాంత్, భరత్, వాసు, కోమల్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎ నగర్‌లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ వద్ద రామప్రభు ఆధ్వర్యంలో అన్నదానం..

**మియాపూర్, అక్షిత ప్రతినిధి:** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఎం.ఏ. నగర్‌లో ఘనంగా జయంతి వేడుకల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అట్టేపల్లి రామప్రభు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించి నమస్కరించారు.

తదనంతరం ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అన్నవితరణ కార్యక్రమానికి అన్నదానం ను అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ అట్టేపల్లి రామప్రభు సౌజన్యంతో నిర్వహించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్ గౌడ్, మోహన్ ముదిరాజ్, టిప్పర్ శ్రీను, కబీర్ కౌశల్, మహేష్ యాదవ్, రాంబాబు, గంగాధర్, ఉత్తమ్, ఓం ప్రకాష్



, అనిల్ కుమార్ ,శ్రీశైలం, రవిగౌడ్, నరేందర్ గౌడ్,రాజశేఖర్, రాజేష్ గౌడ్, లాలయ్య, రాములు, దేవేందర్, గౌతమ్, భీమ్ రాజ్, సంతోష్ , కాంగ్రెస్ పార్టీ నేతఇలీయాస్ షరీఫ్, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, యలమంచి ఉదయ్ కిరణ్, కాజా,వినీత్, సాయితేజ, అజయ్, ప్రశాంత్, శ్రీరామ్, ఎ అర్ పి టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొమురవెల్లి, అక్షిత న్యూస్:** కొమురవెల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు,సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను భారత సమాజానికి అందించిన మహనీయుడు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి సమాన హక్కులు కల్పించింది.

పేదల కోసం,దళితుల కోసం, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు అపారమైనవి. కష్టాలను ఎదుర్కొంటూ చదువుతో ఎదిగి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు.'విద్య నేర్చుకోండి, సంఘటితమవండి, పోరాడండి అనే ఆయన సందేశం ఈరోజు యువతకు మార్గదర్శకం.

మనమందరం అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి, సమానత్వం ఉన్న సమాజాన్ని నిర్మించాలి. అదే ఆయనకు మనం



ఇచ్చే నిజమైన నివాళి. అని అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు,సానాది భాస్కర్, జనగాం శ్రీకాంత్ గౌడ్, బొచ్చు ఎల్లయ్య యాదవ్,సార్ల లింగం, చెరుకు రమణారెడ్డి, ఎరుపుల రాజు, ఏదుల గణేష్, గజ్జ అశోక్, ఎరుపుల శీను,బాల నర్సు, చింతల పరుశరాములు,చింతల రమేష్ గ్రామపంచాయతీ పాలక వర్గం, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయ సాధనే భారతీయ నవజీవన్ పార్టీ లక్ష్యం

### భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను భారతీయ నవజీవన్ పార్టీ ఘనంగా నిర్వహించింది. కరీంనగర్ నగరంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షులు బండి శ్రీనివాస్ శ్రీసన్ ఘనంగా నివాళులర్పించారు.

?ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి అని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగం వల్లనే నేడు మనందరికీ హక్కులు, గౌరవం లభిస్తున్నాయని,

బాబాసాహెబ్ జయంతి రోజైనా ప్రభుత్వం స్పందించి, కరీంనగర్ సర్వే నంబర్ 1104/22లో గత 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆక్రమణల నుంచి రక్షించిన ఈ స్థలంలో భవనం నిర్మించ డమే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. "ధరిత్రీ రక్షతి, మానవతయా వర్ధతి" అనే నినాదంతో భూమిని, మానవత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని, అక్షరాస్యులై, సంఘటితమై, పోరాడాలన్న ఆయన పిలుపును యువత అందిపుచ్చుకోవాలని కోరారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

# రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, జిల్లా పోలీస్ శాఖ, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తాలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం విశిష్ట అతిథులుగా పాల్గొని, రహదారి భద్రతపై ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం 'అరైవ్ అలైవ్' కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రా అందరితో రోడ్డు నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో అధిక శాతం ద్విచక్ర వాహనదారులే ఉండటం విచారకరమన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. పోలీసుల నిరంతర నిఘా, చర్యల వల్ల జిల్లాలో ప్రమాదాల రేటు 17 శాతం తగ్గిందని తెలిపారు. ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25 వేల నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని సీపీ తెలిపారు. రహదారి ప్రమాద బాధితుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సీపీ వివరించారు. రహా వీర్ పథకం ద్వారా ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో





ప్రమాద బాధితులకు రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందుబాటులో ఉంది. హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం తరపున ప్రత్యేక ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకున్నారు.



## సత్తుపల్లి పట్టణంలో ఘనంగా

# బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద మెయిన్ రోడ్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు,సత్తుపల్లి పట్టణ మరియు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, ప్రముఖులు పాల్గొన్నారు.


## డా. బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలు

# ప్రతి తరానికి ఆదర్శం

### - చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**

దళిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, సమ సమాజ స్థాపకుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ జయంతిని క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్



చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, కమిషనర్ ఏ. మారుతి ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. భారతదేశంలో సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ రూపకర్తగా దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహోన్నత నాయకుడిగా డా. అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అసలైన అంబేద్కర్ వారసులు ఈ చిన్నారులే..!

**శుభ్రం చేశారు.. నివాళులు అర్పించారు..!**

**జేబులో ఉన్న డబ్బులతో పూలదండ కొన్నారు..!**




షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: అసలైన అంబేద్కర్ వారసులుగా ప్రజల మన్ననలు చురగొన్న చిన్నారుల ఉదంతం ఇది

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఎవరు పట్టించుకోలేదు.. ఆయన జయంతి సందర్భంగా 9వ తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులే విగ్రహాన్ని నీళ్లతో శుభ్రం చేశారు తమ జేబులో ఉన్న కొన్ని డబ్బులను అందరు ఒకే దగ్గర సమకూర్చికొని పూలదండను తెచ్చుకున్నారు..అదే పూలదండతో ఆయనకు ఘన నివాళి అర్పించి ఆయన ఆశయం కోసం కృషి చేయాలని అంటున్నారు.. ఇది సూపర్ లను ఎంతగానో ఆకట్టుకుంది. అసలైన అంబేద్కర్ వారసులు ఈ చిన్నారులు అనే విధంగా నివాళులు అర్పించారు.

## సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

**తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాజిక



న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ గారి స్ఫూర్తితో ముందుకు సాగాలని. అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశా నిర్దేశం చేస్తూనే ఉంటుందని విశాల పేర్కొన్నారు..

## బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి

కాశీబుగ్గ, అక్షిత న్యూస్: డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వరంగల్ కాశీబుగ్గ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు రజిని కుమార్ యాదవ్, పల్లెబోయిన అశోక్, మల్లికార్జున శాస్త్రి, మార్త శ్రీనివాస్, పెండాల సంపత్, ధర్మపురి రామారావు పూజారి సత్యనారా యణ , ఐతం నగేష్, బండారి గంగయ్య , బసుక రవీందర్, మేడిది సతీష్ , గరిగే సుమతి, రౌతు శ్రీనివాస్, భాష బోయిన వేణు, కొలిపాక సాంబశివుడు, రాచర్ల రచన, బాల్కొండ ప్రియదర్శిని మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి

**- తహసీల్దార్ రాగ్య నాయక్**

అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి: అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి తహసీల్దార్ రాగ్య నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానిక యువత ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రాగ్య నాయక్,ఎస్ఐ శేఖర్,ఎంపీడీఓ ఎండి మోసిన్ బిన్ మహమ్మద్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ రాగ్య నాయక్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తు న్నాయని, ప్రతి ఒక్కరు చదువుకుని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.?ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, సామాజిక న్యాయం వెల్లివిరియడానికి అంబేద్కర్ ఆలోచనా విధానమే మార్గదర్శకమని తెలిపారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా,రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా మలచుకుని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలన్నారు.

ఎంపీడీవో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని,ఆయన యావత్ భారతీయులకు గర్వకారణమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ఆయన అందించిన మార్గదర్శకాలు ఎంతో విలువైనవని అన్నారు.పంచాయతీ కార్యదర్శి



దుర్గయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమతుల్యత గ్రామ స్థాయి నుండే ప్రారంభం కావాలని, పంచాయతీ పరిధిలో ప్రతి పౌరుడికి సమాన గౌరవం,హక్కులు దక్కేలా చూడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.అనంతరం ఎస్సీ కాలనీ యువత అధికారులను గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఐ సాయిరాం,

పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉమామహేశ్వరరావు,నాగరాజు,స్థానిక యువజన సంఘాల ప్రతినిధులు,కాలనీ పెద్దలు ప్రజలు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# నూతన భరోసా భవనం ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

నిర్మల్, అక్షిత ప్రతినిధి: నిర్మల్ జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా, బాధితులకు తక్షణ సహాయం అందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన భరోసా భవనాన్ని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, మొదటగా భరోసా ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.అనంతరం పోక్సో కేసుల బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, కుటుంబ విభేదాల వల్ల విడిపోయి మళ్లీ కలిసిన జంటలకు ప్రోత్సాహకంగా గిఫ్టులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ

మహిళలు మరియు బాలలపై జరిగే నేరాలకు వేగవంతమైన స్పందనతో పాటు, బాధితులకు అన్ని విధాల సహాయం అందించ డంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ తో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, షి టీమ్, భరోసా సిబ్బంది ఉన్నారు.




# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**గ్రామ సర్పంచ్ సూర్య నారాయణమ్మ**

**విశిష్ట అతిథిగా పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**

కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:

పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామ పంచాయతీ దగ్గర గ్రామ సెక్రటరీ జి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ప్రపంచ జ్ఞానీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సూర్య నారాయణమ్మ విశిష్ట అతిథిగా పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై పులమాల వేసి ఘనమైన నివాళు లు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి శు భాకాంక్షలు తెలియజేసారు.

గ్రామ యువకులు గ్రామ అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని పనిచేయాలని గ్రామములో యువకులు చెడు దారులకు వెళ్ళకుండా ఉండాలని కోరినారు. కార్యక్రమములో గ్రామ ఉపసర్పంచ్ భయ్యా రాముడు మాజీ ఎంపీటీసీ డి రవికుమార్ గ్రామ వార్డు సభ్యులు ఎండి సుల్తానా ఇంతియాజ్, ఒర్సు నాగమ్మ చిన్న సుల్తాన్, మద్దని పద్మఅగరయ్య, వంగూరి చెన్నమ్మ రామకృష్ణ,వంగూరి స్వామి,జైని శివలిలబాబు,మాజీ కొత్త యాపట్ల ఉప సర్పంచ్ డి మల్లయ్య,అంబేద్కర్ సంఘం నాయకులు వంగూరి తిరుపతయ్య, వి శంకర్, ముచ్చపోతు శంకర్, డి కిషన్, గ్రామ పంచాయతీ మల్టీ వర్కర్స్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.







## డా.బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- జిల్లాలో ఘనంగా బాబా సాహెబ్ డా.బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు : జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**అక్షిత ప్రతినిధి/ ఆదిలాబాద్:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బాబా సాహెబ్ డా.బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి, జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు ఆహ్వానితులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించి, వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, బహుమతులను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ లు అందజేశారు.

అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆరైవ్-అలైవ్ రోడ్డు భద్రత పోస్టర్ లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రాణాదత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్టాంపులతో రూపొందిస్తున్న అంబేద్కర్ చిత్రపటంపై కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు జైభీమ్ స్టాంప్ ను వేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న వాక్ స్వాతంత్ర్యం, సమానత్వం కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమయ్యాయని కొనియాడారు. దేశంలో ఎన్ని కులాలు, మతాలు ఉన్నప్పటికీ అందరూ శాంతియుతంగా కలిసి ఉండడానికి రాజ్యాంగమే దిక్సూచి అని సూచించారు. ముఖ్యంగా విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, “బోధించు, సమీకరించు, పోరాడు” అనే అంబేద్కర్ పిలుపును గుర్తుచేశారు. జిల్లాలో విద్యా ఫలితాలను పరిశీలిస్తే బాలికలు మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారని, బాలురు సైతం చదువుపై మరింత దృష్టి సారించి సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. యువతకు కేవలం ఇంజనీరింగ్, డాక్టర్ వృత్తులే కాకుండా డిజిటల్ మార్కెటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక రంగాలలో శిక్షణ ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ఇందులో భాగంగా 10 పాఠశాలల్లో ‘లెర్న్ స్మార్ట్ విత్ ఎ ఐ’ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సంక్షేమ రంగంలో భాగంగా ఎస్సీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, ఆరో వాటర్ ప్లాంట్లు, గీజర్ల ఏర్పాటు వంటి పనులు పూర్తి చేశామని వివరించారు. అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం మూడు ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్’ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని స్పష్టం చేశారు. అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నిజాయితీతో కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సమానత్వం, సమన్యాయం సాధించడమే మన లక్ష్యం కావాలని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ విచ్ఛిన్నం అవుతుందని భావించినా, అంబేద్కర్ అందించిన అద్భుతమైన రాజ్యాంగమే నేడు మనల్ని ప్రపంచ నాయకుడిగా నిలబెట్టిందని కొనియాడారు. రాజ్యాంగంలోని సామాజిక సూత్రాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అమలు చేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ సూచనల మేరకు శాంతిభద్రతలను కాపాడటంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో 60 రోజుల్లోనే విచారణ



పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరుస్తున్నామని వివరించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, బాధితులకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించడమే తమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ,అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లే నేడు భారతదేశం ప్రపంచ దేశాలకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకుందని కొనియాడారు. కేవలం హక్కులకే పరిమితం కాకుండా పౌరుల బాధ్యతలను కూడా గుర్తెరగాలని సూచించారు. దళిత వర్గాలు కేవలం రిజర్వేషన్లపైనే ఆధార పడకుండా, జనరల్ కోటాలో కూడా అవకాశాలు సాధించి అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యే అసలైన ఆయుధమని, అంబేద్కర్ కష్టపడి చదివి సాధించిన ప్రగతి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులతో పాటు సాధారణ బ్యాంకింగ్ పథకాలను సైతం సద్వినియోగం చేసుకోవాలని, దళిత జాతి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి ఫలాలు లభిస్తున్నాయని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ పొంది గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన జైనథ్ మండలం ఆడ గ్రామానికి చెందిన అవినాష్ ను శాలువాతో కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీలు సన్మానించి, వనిత డైరెక్టర్ గా అంబేద్కర్ జీవిత చరిత్ర పై రూపొందించిన వీడియో సిడిని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, బిసి సంక్షేమ అధికారి సోనియా, ఆర్డీఓ స్రవంతి, ఈడి మనోహర్, రవాణా శాఖ అధికారులు రవీందర్, శ్రీనివాస్, హరీంద్ర, వార్డుల కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా విషు పూజ కార్యక్రమం

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న గత కొన్ని సంవత్సరాలుగా విషు పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం అయ్యప్ప చిత్ర పటానికి పూజలు చేసి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఎఫ్ఎసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్ పాల్గొని శ్రీ కృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డన చేసారు. అయ్యప్ప సేవాసమితి వారి ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా విషు



పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తు స్థానికులను భక్తి మార్గంలో నడిచే విధంగా చేయడం అభినందనీయమని అన్నారు. భక్తితో పాటు సామాజిక సేవలోనూ ముందుండి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కాయక్రమంలో ఎస్పి రాజు, ఆకుల రామకృష్ణ అయ్యప్ప సేవాసమితి సభ్యులు బద్రి శ్రీనివాస్, సాధం ఆనంద్, పూదారి జనార్ధన్, మేడరం ప్రదీప్, కోటగిరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ హైవేపై వంతెన నిర్మాణ పనులు

**దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపులపై ప్రత్యేక చర్యలు**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్**

**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ హైవే పై మంచినీళ్ల బావి వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలను నివారించేందుకు జిల్లా






పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. పనుల సమయంలో వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తో పాటు , ట్రాఫిక్ సజావుగా నడిచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంతం ముఖ్య రహదారిపై ఉండటంతో రోజు వారీ వాహన రాకపోకలు అధికంగా ఉంటాయి కావున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ వారు తెలిపిన ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలు, వాహనదారులు అనుసరించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తాత్కాలిక మార్పులు ఉండటంతో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.